TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 28 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2

## కెసిఆర్ పై ప్రొఫెసర్ కోదండరాం కీలక వ్యాఖ్యలు..




**మన వార్త** మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ రీ ఇంజినీరింగ్కు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారు. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని క్యాట్ చెప్పిందన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరో రకంగా చేయడంతోనే కుంగిపోయిందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ మెటీరియల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా సరిగా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుందన్నారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్ను కోరాం. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసింది.మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. బీఆర్ఎసే విచారణ కమిషన్ వేయాలని కోరింది. కమిషన్ వేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో ఆ పార్టే కోరింది. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలి. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని వారు చూస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తమపైన ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం. బీఆర్ఎస్ పాలనలో మాపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరుతున్నాను. బొగ్గు గనులను వేలం వేయడమంటే అది ప్రైవేటీకరణకు దారి తీస్తోంది. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.

## కెసిఆర్ నివాసానికి ప్రజల తాకిడి...



**మన వార్త** సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నివాసానికి పార్టీ కార్యకర్తలు, అభిమానుల తాకిడి రోజురోజుకు పెరిగిపోతున్నది.తమ అభిమాన నేతను చూసేందుకు ప్రతిరోజు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఆయనను శాలువాలతో సత్కరించి, కుటుంబసమేతంగా ఫొటోలు దిగుతున్నారు. వచ్చిన ప్రతి కార్యకర్తను, అభిమానిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ప్రత్యేక సమయం కేటాస్తున్నారు. కేసీఆర్ వారి యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. అభిమానుల తాకిడితో కేసీఆర్ నివాసం బుధవారం కికిరిసిపోయింది. వచ్చిన వారందరినీ ఒక్కొక్కరిగా కేసీఆర్ వద్దకు పంపించేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. ఈ సందర్భంగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అనే నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

## ఎన్‌కౌంటర్: ముగ్గురు ఉగ్రవాదులు మృతి



శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. దోడా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. దోడా జిల్లాలోని ఒక అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కొనిఉన్నారనే సమాచారంతో భద్రతా సిబ్బంది ఇక్కడ తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఈ ఉగ్రవాదులే ఇటీవల భారత సైన్యంపై కాల్పులు జరిపి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు ఇటీవల వరుస దాడులకు పాల్పడుతున్నారు. దీంతో దోడా, రాజౌరీ, పూంచ్ ప్రాంతాల్లో తనిఖీలు, ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ నెల 11న భద్రతా దళాలపైఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఐదుగురు సైనికులతో పాటు ఓ పోలీసు అధికారి తీవ్ర గాయాలపాలయ్యారు. మరో ఘటనలో పోలీస్ క్యాంపుపైనా దాడులు చేశారు. మరోవైపు భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలోనూ భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో అక్కడా హైఅలర్ట్ ప్రకటించారు.

## ఫిరాయింపులకు బాధ్యుడు కేసీఆర్ ఏ...



**మన వార్త** పలు శాఖలకు మంత్రులు లేరని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారని, అయితే రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని స్పష్టం చేశారు. విద్యాశాఖ తన వద్దే ఉందన్నారు.ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడి మంత్రులు మెరుగ్గా ఉన్నారో లేదో చూడాలని హితవు పలికారు. ఢిల్లీలో నేడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ , తెలంగాణలో ఏ శాఖలు ఖాళీగా లేవన్నారు. అన్ని శాఖలకు సమర్థవంతమైన మంత్రులు ఉన్నారన్నారు.ప్రభుత్వాన్ని పడగొట్టడవే కెసిఆర్ భావదారిద్ర్యం..ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం అని సీరియస్ అయ్యారు. కేసీఆర్‌కు ఇప్పటికీ కనువిప్పు కలగలేదన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించామన్నారు. రాష్ట్రావతరణ దినోత్సవంలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్ అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేసీఆర్ లాక్కున్నారని గుర్తు చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ టూర్ కోసం

## అన్ని ఏర్పాట్లు పూర్తి...




**మన వార్త** సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ టూర్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. హెలికాప్టర్ లో హైదారాబాద్ నుంచి టెక్స్ టైల్ పార్క్ కు 12 గంటలకు సీఎం చేరుకుంటారని చెప్పారు. టెక్స్ టైల్ పార్క్ సందర్శించి కొత్త కంపెనీల స్థాపన, ఉపాధి కల్పన , కోసం ప్రభుత్వ పరంగా చేపట్టాల్సి అంశాలపై సీఎం పరిశీస్తారని తెలిపారు.అక్కడ నుంచి సెంట్రల్ జైల్ కూల్చి ఆ స్థలంలో నిర్మిస్తున్న హాస్పిటల్ నిర్మాణ పనులను సీఎం పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్ కు చేరుని వనమహోత్సం ప్రారంభించి ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి రివ్యూ చేపడతారని వెల్లడించారున. హనుమకొండ కలెక్టరేట్ లో 15 అంశాలపై సీఎం రేవత్ రెడ్డి సుదీర్ఘంగా రివ్యూ చేస్తారని చెప్పారు. శ్రీ భద్రకాళి గుడి మాఢ వీధుల నిర్మాణం, వరంగల్ నూతన మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ సిటీ పనులు, రింగ్ రోడ్, మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్దరణలంటి అంశాలపై రివ్యూ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ వల్ల రెండు నెలలు పనులు చేయలేకపోయామని ఇప్పటికే నయింనగర్ నాలా పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గ్రేటర్ వరంగల్ లో పెండింగ్ పలనులను స్పీడ్ గా పూర్తిచేసేందుకు సీఎం రివ్యూలో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెప్పారు .

## ప్రతిపక్ష నేతగా రాహుల్..
## ఈ నియామకాల్లో కీలక భూమిక



న్యూఢిల్లీ: దాదాపు పదేళ్ల తర్వాత లోక్‌సభలో విపక్ష పార్టీ సభ్యుడికి ప్రతిపక్ష నేత హోదా దక్కింది. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తాజాగా ఆ బాధ్యతలు స్వీకరించారు.దీంతో కేబినెట్ మంత్రికి ఉండే సౌకర్యాలు పొందనున్నారు. లోక్‌సభలో విపక్ష కూటమికి నేతృత్వం వహించడమే కాకుండా.. ఇసి, సిబిఐ, ఇడి వంటి ప్రభుత్వ సంస్థలకు చీఫ్‌లను నియామకంలోనూ రాహుల్ కీలక భూమిక పోషించనున్నారు. 2014, 2019 ఎన్నికల్లో మొత్తం సీట్లలో 10 శాతం దక్కించుకోకపోవడంతో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే అవకాశం ఎవరికీ రాలేదు. దీంతో రెండు దఫాలుగా ప్రతిపక్ష సభ్యుడి హోదా ఖాళీగా ఉంటూ వచ్చింది. ఈసారి 99 సీట్లను గెలుచుకోవడంతో రాహుల్‌కు ఆ హోదా దక్కింది. వాస్తవానికి 1969 వరకూ ప్రతిపక్ష నేతకు ఎలాంటి గుర్తింపు, హోదా, ప్రత్యేకాధికారాలు ఉండేవి కావు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత జీతభత్యాల చట్టం-1977 ద్వారా ప్రత్యేక గుర్తింపునివ్వడం మొదలుపెట్టారు. అలాగే వేతనంగా రూ.3.3 లక్షలు, జడ్ కేటగిరీ భద్రత లభిస్తుంది. పార్లమెంట్ బిల్డింగ్‌లో ఆయనకో కార్యాలయం, ప్రభుత్వ బంగ్లా, సిబ్బంది కూడా ఉంటారు. లోక్‌సభలో విపక్ష సభ్యులు కూర్చునే చోట తొలి సీటు కేటాయిస్తారు. అలాగే ప్రతిపక్ష నేతగా కొన్ని నియామకాల విషయంలో రాహుల్ గాంధీ భాగస్వామ్యం ఉంటుంది. ముఖ్యంగా ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్లను నియమించే ముగ్గురు సభ్యుల కమిటీలో రాహుల్ గాంధీ ఒకరిగా ఉంటారు. ప్రధాని, కేంద్రమంత్రి ఇతర సభ్యులుగా ఉంటారు. అలాగే, సిబిఐ, ఇడి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వంటి ప్రభుత్వ ఏజెన్సీలకు అధిపతులను నియమించే కమిటీలోనూ రాహుల్ కీలకంగా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో ప్రధాని మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా ఆయన నియమించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఈ కమిటీలో సభ్యుడిగా ఉంటారు. దీంతోపాటు ప్రతిపక్ష నేతగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, పబ్లిక్ అండర్ టేకింగ్స్, కొన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీల్లో సభ్యుడిగా రాహుల్ గాంధీ వ్యవహరిస్తారు.

2లో

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## యూరిక్ యాసిడ్ సమస్య తగ్గాలంటే..



మన వార్త: శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల కొందరు విపరీతమైన అసౌకర్యానికి గురవుతుంటారు. యూరిక్ యాసిడ్ కంట్రోల్ చేయడానికి కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే కొన్ని రకాల పండ్లు తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే ఈ పండ్లను రెగ్యులర్ గా తీసుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..పుచ్చకాయలో సిట్రులిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. పైనాపిల్‌లో వివిధ రకాల విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో బ్రోమెలైన్ అనే ఉద్దీపనం ఉంటుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు ఏర్పడినప్పుడు గౌట్ నొప్పి మొదలవుతుంది. దీని నుంచి ఉపశమనం పొందాలంటే నారింజలు అధికంగా తినాలి. ఇవి యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా ఏర్పడకుండా నిరోధిస్తాయి. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ యాపిల్స్ తినాలని వైద్యులు సూచిస్తున్నారు. యూరిక్ యాసిడ్ నివారణకు కూడా ఇది చాలా మంచిది. కివీ పండుతో కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. యూరిక్ యాసిడ్‌తో పోరాడడంలో ఇది చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. బ్లూబెర్రీ ఒక చిన్న పండు ఈ పండులో చాలా సుగుణాలు ఉన్నాయి. ఇందులోని ఆంథోసైనిన్లు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహకరిస్తాయి. చెర్రీ పండ్లు కూడా యూరిక్ యాసిడ్‌కు వ్యతిరేకంగా పోరాడగలవు. విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఈ పండు యూరిక్ యాసిడ్ నొప్పిని తగ్గిస్తుంది.

## ఉత్తమ సేవా పథకం అందుకున్న అల్వాల్ ఎస్ హెచ్ ఓ.రాహుల్ దేవ్..



**–శాలువాలతో సన్మానం ఇచ్చిన అల్వాల్ బిజెపి నాయకులు..**

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 (మన వార్త ప్రతినిధి:అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ. రాహుల్ దేవ్ కు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ సేవ పథకం అందుకున్నందుకు. అభినందనలు సన్మానాలు ఆ సాధారణమైన అంకితభావానికి తిరుగులేని నిబద్ధతకు మరియు అత్యంత సేవకు నిదర్శనం. అవిశ్రాంత ప్రయత్నాలు అల్వాల్ యొక్క భద్రత మరియు మెరుగుపట్టడమే కాకుండా కట్ట అమలులో శ్రేష్టతకు ఉన్నత ప్రమాణాన్ని కూడా ఏర్పాటు చేశాయి మీ విజయాల పట్ల మేము చాలా గర్విస్తున్నాము మరియు మీ ఆదర్శపరమైన సేవకు కృతజ్ఞతలు తెలుపుతూ. అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు అభినందించారు.

## కాంట్రాక్టు కార్మికులకు 21 వేల జీతం ఇవ్వాలి



**జహీరాబాద్, జూన్ 27(మన వార్త ప్రతినిధి):** కాంట్రాక్టు కార్మికులకు 21 వేల రూపాయల జీతం ఇస్తూ, శాశ్వత ఉద్యోగులు గా గుర్తించాలని జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు ధర్నా చేశారు. అనంతరం ఆ కార్యాలయ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికులకు కనీస గౌరవ వేతనం ఇస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులను చిన్నచూపు చూడటం సరైంది కాదన్నారు. కార్మికుల జీతాల పట్ల నిర్లక్షం వహిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కామయ్య, సంజీవ్, యశోదమ్మ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సంస్కృత కళాశాలలో నూతనంగా జాయిన్ అయిన విద్యార్థులు




**వేములవాడ, జూన్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ క్షేత్ర మహాత్మ్యం, చరిత్ర, దేవాలయాల ప్రాశస్త్యాన్ని తెలియచేయడానికి గాను వేములవాడలోని ప్రధాన దేవాలయాలను సందర్శింపజెస్తూ అక్కడి విశేషాలను, చారిత్రక ప్రాధాన్యతలను వివరిస్తూ విద్యార్థులతో క్షేత్ర పర్యటన. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి ఆదేశాల మేరకు కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ సందెవేని తిరుపతి, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ చంద ప్రకాశ్, శ్రీరిషలు మరియు నూతనంగా జాయిన్ అయిన విద్యార్థులకు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకుపరమర్శించిన
## గంభీరావుపేట రాజన్నసిరిసిల్ల జిల్లా దళిత సంఘల నాయకులు



**గంభీరావుపేట,జూన్ 27 (మన వార్త ప్రతినిధి)**సత్యం భార్య రూపా దేవి గారు ఇటీవలే కడుపునొప్పితో బాధపడుతూ ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది. హైదరాబాదు అల్వాల్ పంచశీల కాలనీ లో తన నివాసం వెళ్లి పరమర్శించిన గంభీరావుపేట రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత సంఘ ల నాయకులు. ఎగదండి స్వామి గంభీరావుపేట మాజీ ఎంపిటిసి మరియు నర్మల గ్రామం , మాజీసర్పంచ్ ఎడ పోయిన రాజు గంబీ రావు పేట సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్ గబి ఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకుడు పంపరి మహేష్ గారు %మీరూ% ని ఓదార్చి పరామర్శించి వారిని వారి తల్లిదండ్రులను పిల్లలను ఓదార్చడం జరిగింది ఆ భగవంతుడు రూప దేవి గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అలాగే కుటుంబానికి గుండె ధైర్యాన్ని కల్పించాలని భగవంతుని వేడుకున్నారు

## పాయం రాములమ్మ చిత్రపటం కి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు..



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో జిల్లాకి విచ్చేసిన మంత్రుల పర్యటనలో భాగంగా ఇటీవల పినపాక ఎంమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి స్వర్గియులైనారు వారి నివాసంకి వెళ్లి రాములమ్మ చిత్రపటం కి పూలమాల వేసి నివాళులర్పించిన ఏడవల్లి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన తుమ్మ గణేష్



**గజ్వేల్ జూన్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ను వర్గల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మ గణేష్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మార్చడానికి కృషి చేసిన కెసిఆర్ ప్రజల ఆదరణ పొందిన నాయకుడు అని గతంలో తెలంగాణ నుండి వలసలు ఉండేవని కెసిఆర్ ప్రభుత్వం హయంలో ఇతర ప్రాంతాల వారు తెలంగాణకు వలస వచ్చారని గుర్తు చేశారు రైతు బాంధవుడు కెసిఆర్ అని అన్నారు కెసిఆర్ నన్ను ఆప్యాయంగా పలకరించి శాలువా కప్పడం సంతోషంగా ఉందని అన్నారు

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చందుర్తి మండల్, జూన్ 27 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం లో గత వారం రోజులక్రితం అనారోగ్యం తో చనిపోయిన చింతం గంగారాం కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ నేత మ్యాకల పరశు రాములు పరామర్శించి చిన్నగా ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందించినందుకు బాధిత కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతం శంకర్, అమరబంద సాయికుమార్, మ్యాదరి వికాస్, మ్యాదరి బాబు, అందాసు మల్లయ్య, గాజుల శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి



**– ఎమ్మార్వో కి బిజెపి నాయకుల వినతి పత్రం ...**

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 (మన వార్త ప్రతినిధి:అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లో ఎమ్మార్వో కార్యాలయం లో నిర్వహించిన అల్వాల్ సర్కిల్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. వల్లభ్ నగర్ లోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ని అల్వాల్ ప్రాంతానికి తరలించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఎలక్ట్రిసిటీ కార్యాలయం. పోలీస్ స్టేషన్. ఈ సేవ కార్యాలయం. పోస్ట్ ఆఫీస్. గవర్నమెంట్ హాస్పిటల్. రైతు బజార్ అన్ని కార్యాలయాలు అల్వాల్ మండలంలో ఉన్నాయి. మరి రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎక్కడో హైదరాబాద్ జిల్లాలో 13 కిలోమీటర్ల దూరాన ఉన్నది. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలించలేని మైనం. రిజిస్ట్రేషన్ కార్యాలయం అల్వాల్ మండలంలో వెంటనే ఏర్పాటు చేయాలని అల్వాల్ కు తరలించే చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు కోరారు.

## వరద కాలువను శుభ్రం చేయించిన చైర్మెన్..



**జమ్మికుంట, జూన్ 27( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు డ్రైనేజీ కాలువను పరిశీలించి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని వరద నీరంతా డ్రైనేజీల ద్వారా నాయిని చెరువులో చేరుతుంది. ఈ సందర్భంగా వరద కాలువలను శుభ్రం చేయడంతో పాటు నాయిని చెరువులోకి వెళ్తున్న కాలువలో ఉన్న చెత్తాచెదారం ను ప్రోక్లైన్ సహాయంతో తీసివేశారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఇంటి యజమానులు సైతం మురికి కాలువలో ప్లాస్టిక్ బాటిలను, కవర్లను వేయకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తడి చెత్తా పొడి చెత్తా వేరు చేసి మున్సిపాలిటీ నుండి వచ్చే చెత్త వాహనాలలో వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దిలీప్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.ఆర్. లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలి..



**–పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**వేములవాడ, జూన్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):** సీ.ఎం.ఆర్. లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించి సకాలం లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మిల్లర్లు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి సకాలం లో లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటైన మున్నూరు కాపు యువజన సంఘం...



**గంభీరావుపేట, జూన్ 27(మన వార్త ప్రతినిధి)**గంభీరావుపేటలో నూతనంగా ఏర్పాటైన మున్నూరు కాపు యువజన సంఘం. ఇందులో భాగంగా మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులను ఉపాధ్యక్షులను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు అయిలెని కిరణ్ బాబు లింగన్నపేట, ప్రధాన కార్యదర్శి సుంకరి ప్రశాంత్ పటేల్ , గాంభీరావుపేట ఉ ప అధ్యక్షులుగ్యాద దేవరాజు పొన్నాలపల్లె, ఉప అధ్యక్షులు చిలుక ప్రశాంత్ పటేల్ ముస్తాఫానగర్ కార్యదర్శిదేశాట్ల రాజశేఖర్ గంభీరావుపేట, కార్యదర్శి మెల్ల శ్రావణి పటేల్లారెడ్డిపేట ప్రచార కార్యదర్శి వరుస రాజు గోరంటాల,కార్య వర్గ సభ్యులుగా జిల్లల్లా మహేందర్గాంభీరావుపేట,చిలుక ఎల్లం ముస్తాఫానగర్,కోమిరిశెట్టి రాజు గోరంటాల,సుంకరి నరేష్ పటేల్ జిల్లాపల్లె,గంగి శెట్టి మనోజ్ గంభీరాపేట,బందెల వేణుగోపాల్ పటేల్ లింగన్నపేట,పల్లె శ్రీనివాస్ గంభీరావుపేట,నాయిని శెంకర్ కోళ్లమాద్ది,గడ్డం బాలు గంభీరావుపేట, మల్లారెడ్డిపేట లుగా నియమితులయ్యారు.

## అక్రమాలకు అవినీతికి ఆద్యుడు కౌశిక్ రెడ్డి..

**–కౌశిక్ వి గురివింద మాటలు...**

**–నీ అనుచరులు కబ్జా దారులే...**



**జమ్మికుంట, జూన్ 27( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సీనియర్ నాయకుడు పోనగంటి మల్లయ్య తన నివాసంలో కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశంట నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ నడిబొడ్డులో ఉన్న మహిళ సంఘ భవన స్థలాన్ని అక్రమంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచరులు ఆక్రమించారు అని అన్నారు. మహిళ సంఘ భవన స్థలంకు సంబంధించిన సర్వే నెం 648 కబ్జాదారులు పేపర్ లో చూపించిన సర్వే నెం 652 ఆదికార బలంతో సర్వే నెం 652 లో భవనాన్ని కట్టాల్సిన కబ్జాదారులు 648 లో కట్టి అధికారులను తప్పుతోవ పట్టించారని అన్నారు. మహిళ సంఘ భవన స్థలాన్ని నీ అనుచరుడు కబ్జా చేసి అందులో భవన నిర్మాణం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మహిళ సంఘ భవన స్థలంలో అక్రమంగా నిర్మాణం చేసిన అక్రమ కట్టడాన్ని అధికారులు వెంటనే కూల్చి వేయాలని డిమాండ్ చేశారు. సర్వే నెం 629 ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచరులు 59 జీవో తో అనేక భూములను కబ్జా చేశారనీ,ఆనాడు ఎమ్మెల్సీగా నేడు ఎమ్మెల్యే గా కౌశిక్ రెడ్డి ఆగడాలు అవినీతిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కాంగ్రెసు పార్టీలోకి వస్తానంటే మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారని అక్కసుతో కౌశిక్ రెడ్డి అర్థంలేని ఆరోపణలు చేసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరువు ప్రతిష్ట కు భంగం కలిగిస్తున్నాడని అన్నారు. మతి భ్రమించి ఏం చేయాలో అర్థం కాక పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తున్న నీ గురించి మాట్లాడి సమయం వృధా చేయకండి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు సమయం కేటాయించండి అని మా నాయకుడు చెప్పిన మాటలకు కట్టుబడి ఇక పై నీగురించి నీ ఆరోపణలకు తాము కాని మా నియోజక వర్గ ఇంచార్జి కాని స్పందించి సమయం వృథా చేయబోమని చెప్పారు. కౌశిక్ రెడ్డి మాత్రం పబ్లిసిటీ కోసం చిల్లరగా వ్యవహరిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై పార్టి పైనఅనుచిత వ్యకులు చేస్తే వూరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కౌన్సిలర్లు పొనగంటి సారంగం, పొనగంటి రాము,కుతాడి రాజయ్య,బొంగోని వీరన్న,మారపెల్లి బిక్షపతి, రావికంటి రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు సాయిని రవి,కాంగ్రెస్ నాయకులు, బిట్ల మోహన్, గుల్లి మొగిలి, ఎలగందుల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత



**పటాన్ చెరువు, జూన్ 27(మన వార్త ప్రతినిధి డి. రాము):** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు చేపట్టిన వాహన తనిఖీల్లో ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ సింగ్ వద్ద నుంచి 350 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మెదక్ డివిజన్ ఆధ్వర్యంలో పాశమైలారం గ్లాండ్ ఫార్మా కంపెనీ దగ్గర వాహన తనిఖీలు చేపట్టారు.

# కలలో కూడా ఊహించలేని క్లైమాక్స్..!



**మన వార్త** ప్రభాస్ తెలుగు సినిమాఇండస్ట్రీ నుంచి ప్రపంచ స్థాయిలో హీరోగా ఎదిగారు. ప్రస్తుతం ఈయన నటించి విడుదలైన చిత్రం కల్కి 2898 ఏడి థియేటర్లలో అదరగొడుతోంది.అసలు ఇందులో ప్రభాస్ పాత్ర కానీ, ఇతర నటీనటుల పాత్రలు కానీ చాలా అద్భుతంగా తీర్చిదిద్దారు నాగ్ అశ్విన్. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే ప్రీమియర్ షోలు రిలీజ్ అయి మంచి టాక్ తెచ్చుకుపోతున్నాయి. ట్విట్టర్ లో ఎక్కడ చూసినా కల్కిసినిమా గురించి మాత్రమే వినిపిస్తోంది. సినిమా మొదటి భాగం నుంచి మొదలు క్లైమాక్స్ వరకు గూస్ బంప్స్ తెప్పించే సీన్స్ ఉన్నాయి. ఈ విధంగా పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న ఈ చిత్ర స్టోరీని డైరెక్టర్నాగ్ అశ్విన్, హాలీవుడ్ సినిమాకు ఏ మాత్రం తక్కువ కాకుండా తెరకెక్కించారు. ఇక క్లైమాక్స్ విషయానికి వస్తే సినిమా చూస్తున్న వారికి సరికొత్త ప్రపంచంలోకి వెళుతున్నట్టు అనిపిస్తుంది. ఇలాంటి క్లైమాక్స్ ఉంటుందని కలలో కూడా ఊహించి ఉండరు అనుకోండి. మొదటి భాగంలో నటినటుల పాత్రలను పరిచయం చేస్తూ స్లోగా కథను నడిపించిన నాగ్ అశ్విన్, ఇంటర్వెల్ వచ్చేసరికి ఒక్కసారిగా విస్ఫోటనాన్ని చూపించారు. మొదటి భాగంలో విజువల్స్ ఇప్పటికీ ఏ ఇండియన్ సినిమాలో చూడనంతగా ఉన్నాయి. ఇక సెకండ్ భాగంలో యాక్షన్ సన్నివేశాలు అందరినీ ఆకట్టుకుంటాయి. అప్పుడే దీపికా పడుకునే ఎంట్రీ, యాక్షన్ సీన్ కూడా సెకండ్ హాఫ్ లో ఉంది. క్లైమాక్స్ విషయానికి వస్తే ఈ చిత్ర స్వరూపాన్ని మార్చేసిందని చెప్పవచ్చు. నాగ్ అశ్విన్ క్లైమాక్స్ ని అద్భుతంగా తీర్చిదిద్దాడు. థ్రిల్లింగ్ సీన్స్, విజువల్ ఎఫెక్ట్, యాక్షన్ ఎపిసోడ్స్ ఇలా ఎలాంటి మైనస్లు కనిపించకుండా సినిమాలు తెరకెక్కించారని చెప్పవచ్చు.

## జిల్లా విద్యాధికారి జారీ చేసిన సర్క్యులర్ కాపీని ఎంఈఓ ఆఫీస్ లో అందజేస్తున్న టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు



**జమ్మికుంట, జూన్ 27( మన వార్త ప్రతినిధి):**హుజరాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ పిల్లలందరికీ ఫీజులో 100శాతం రాయితీ కల్పించాలని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట, మండల విద్యాధికారి కార్యాలయంలో డివోఓ జారీ చేసిన రాయితీ కాపీని ఎంఈఓ ఆఫీస్ లో అందజేశారు. ఈ సందర్భంగా యోహన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వగా జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 100శాతం మానవతా దృక్పథంతో ఫీజు రాయితీ కల్పించాలని డి ఈ ఓ సర్క్యులర్ జారీ చేశారు.జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల విషయంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు మండలాల ఎంఈఓ లకు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వనికి చేరవేసే క్రమంలో జర్నలిస్టులు ముందుంటారని, జర్నలిస్టుల పిల్లలపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాధికారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ తో పాటు ఉపాధ్యక్షుడు ఏబుషి సంపత్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దోడ్డే రాజేంద్రప్రసాద్, రవికృష్ణ రచ్చ, పెద్ది సంతోష్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంఈఓ గా శ్రీనివాస్ రెడ్డి



**శంకరవట్నం,జూన్ 27(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**కలెక్టర్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం ఇంచార్జ్ ఎంఈఓ గా కొమ్మెర శ్రీనివాస్ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ డీఈఓ జనార్ధన్ రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఇన్చార్జి ఎంఈఓ గా విధులు నిర్వహించిన నరసింహ రెడ్డిని విధుల నుంచి ఉపసంహరిస్తూ యధాతంగా హుజురాబాద్ మండలం కనుకులగిద్ద జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.హుజురాబాద్, జమ్మికుంట,వీణవంక ఇల్లందకుంట,శంకరపట్నం, సైదాపూర్ మండలాలకు ఎంఈఓ గా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొమ్మెర శ్రీనివాస్ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు.

## జమ్మికుంట రైస్ మిల్లులపై టాక్స్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడి..



**-కోట్ల విలువగల వరి ధాన్యం మాయం...**


**జమ్మికుంట, జూన్ 27( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని రెండు రైస్ మిల్లులలో టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి సోదాలుచేశారు.అక్రమాలకుపాల్పడినట్లు గుర్తించారు.ఆరుగాలం చెమటోడ్చి రైతులు పండించిన పంటను కొనుగోలు చేసిన వారి ధాన్యన్ని రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లులకు కష్టం మిల్లింగ్ కింద అప్పగించిన కోట్లాది రూపాయలు విలువ చేసే వరి ధాన్యం బియ్యం రూపానా ప్రభుత్వానికి చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆశయాలు నీరుగాడుతున్నాయి.రాష్ట్ర సివిల్ సప్లై కమిషన్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని సీతారామ ఇండస్ట్రీస్, మహా శక్తి రైస్ ఇండస్ట్రీస్ రెండు మిల్లులలో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, అతిరాము ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. మహాశక్తి ఇండస్ట్రీస్ లో ఉండవలసిన దానికంటే అతి తక్కువ వడ్ల బస్తాలు ఉన్నాయి. కోట్లాది రూపాయల వారి ధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారులు గుర్తించారు. సీతారామ రైస్ ఇండస్ట్రీస్ లో లక్షకు పైగా ఉండవలసిన బస్తాలకు గాను వేల బస్తాల లోపే ఉంనట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు చెందిన రైస్ మిల్లు వ్యాపారి మారుతీ కి చెందిన ఈ రెండు మిల్లులలో సిఎంఆర్ ధాన్యాన్ని బియ్యం రూపంలో మార్చి ప్రభుత్వానికి చెల్లించవలసి ఉండగా అధికారుల అంచనాల ప్రకారం లెక్కకు రాకపోవడంతో ఇతర ప్రాంతాలకు అక్రమార్గంలో వరి ధాన్యాన్ని అమ్ముకున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ఈ దాడులలో డి టి ఎస్ వసంతరావు, హుజూరాబాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, హుజురాబాద్ తాసిల్దార్ విజయకుమార్, వినవంక తాసిల్దార్ లక్ష్మణ్ పలువురు అధికారులు వున్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి...!



యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే శివసేన రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పార్లమెంట్ ముట్టడిలో భాగంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ , హుజురాబాద్ నియోజకవర్గం కార్యనిర్వాహక అధ్యక్షులు మమ్మద్ సజ్జాద్ కలిసి ఢిల్లీకి ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్ ముట్టడిలో భాగంగా యూత్ కాంగ్రెస్ సజ్జు మాట్లాడుతూ నేడు పార్లమెంట్ ముట్టడిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలపై అదేవిధంగా %చీజుజు% పరీక్ష పత్ర లీకేజీ జరిగినా కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై 24 లక్షల పైగా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వం పై గలమెట్టడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే నీటి పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారని ఊహించని రీతిలో తీర్పు ఇచ్చారని వారు పాలిస్తున్నటువంటి పాలిత ప్రాంతాల్లోనే ఎదురుదెబ్బ తిన్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని విద్యార్థుల ఉద్యోగుల ఉజ్వల భవిష్యత్ భవిష్యత్తును పాడు చేయవద్దని గుడులు గోపురాలపై ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థ పై గాని వైద్య విద్య విద్యార్థుల ఏ ఇతర విషయాలపై లేదని ఇప్పటికైనా మీ యొక్క పరిపాలనలో మార్పులు తెచ్చి ప్రజలకు విద్యార్థులకు యువతకు అణువుగా మీ పరిపాలన ఉండాలని యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తెలంగాణలో ఉన్నటువంటి కేంద్ర మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది.

# టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా భారీ జంప్



ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా భారీ జంప్ కొట్టాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ ఏకంగా నాలుగు స్థానాలు మెరుగుపర్చుకుని మూడో స్థానానికి ఎగబాకాడు.ప్రస్తుతం హార్దిక్ ఖాతాలో 213 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఈ జాబితాలో లంక కెప్టెన్ వనిందు హసరంగ మొదటి స్థానంలో ఉండగా.. ఆఫ్ఘన్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నబీ రెండో స్థానంలో ఉన్నాడు.హసరంగ ఖాతాలో 222 రేటింగ్ పాయింట్లు ఉండగా.. నబీ ఖాతాలో 214 పాయింట్లు ఉన్నాయి. వరల్డ్‌కప్ ప్రదర్శనల ఆధారంగా తాజా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో చాలా మంది ర్యాంకింగ్స్‌ను మెరుగుపర్చుకున్నారు. హసరంగ ఒక స్థానాన్ని, నబీ రెండు స్థానాలను, మార్క్రమ్ రెండు స్థానాలను (8వ ర్యాంక్), మ్యాక్స్‌వెల్ మూడు స్థానాలను (15వ ర్యాంక్), రసెల్ ఆరు స్థానాలను (16వ ర్యాంక్) మెరుగుపర్చుకున్నారు.టాప్-20 భారత్ నుంచి హార్దిక్‌తో పాటు అక్షర్ పటేల్ ఉన్నారు. అక్షర్ 130 రేటింగ్ పాయింట్లతో 19వ స్థానంలో ఉన్నాడు. తాజా ర్యాంకింగ్స్ అత్యధికంగా లబ్ది పొందిన ఆటగాడు రోస్టన్ ఛేజ్. ఈ విండీస్ ఆల్‌రౌండర్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 12వ స్థానానికి చేరుకున్నాడు.

## సెమీస్‌లో సౌతాఫ్రికా చేతిలో ఆఫ్ఘనిస్తాన్ దారుణ ఓటమి...



**మన వార్త** టీ20 వరల్డ్‌కప్ సెమీస్‌లో సౌతాఫ్రికా చేతిలో ఆఫ్ఘనిస్తాన్ దారుణంగా ఓటమిపాలైంది. అయితే ఆ ఓటమికి ఇండియానే కారణమంటూ ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ ఆరోపించారు.ఇండియాకు ప్రియార్టీ ఇవ్వడం వల్లే ఆఫ్ఘన్ వత్తిడికి గురి కావాల్సి వచ్చిందన్నాడు. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 56 రన్స్‌కే ఆలౌటైంది. అయితే వరల్డ్‌కప్ షెడ్యూల్ ఇండియాకు ఫేవర్‌గా రూపొందించారని, దాని వల్లే ఆఫ్ఘన్ జట్టుపై వత్తిడి పడినట్లు మైఖేల్ వాన్ ఆరోపించారు.సూపర్-8 స్టేజ్ మ్యాచ్ ముగిసిన తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు సెమీస్ కోసం ప్రిపేరయ్యేందుకు ఎక్కువ సమయం లేకుండాపోయిందన్నారు. సోమవారం సెయింట్ విన్సెంట్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ సెమీస్‌కు అర్హత సాధించిందని, ఆ తర్వాత మంగళవారం ట్రినిడాడ్ వెళ్లేందుకు 4 గంటల పాటు ఫ్లయిట్ ఆలస్యం అయ్యిందని, కొత్త వేదికపై ప్రాక్టీస్ చేసే టైం లేకుండాపోయిందని, ఇది ఆటగాళ్లకు గౌరవం ఇవ్వలేకపోవడమే అని వాన్ పేర్కొన్నాడు.గతంలో ఆ వేదికపై ఆడిన అనుభవం ఉన్నా.. సెమీ ఫైనల్‌కు ముందు ఒకరోజు ప్రిపరేషన్ ఉండాల్సిందే అని వాన్ అభిప్రాయపడ్డారు. నిజానికి ఆఫ్ఘనిస్తాన్ తన సెమీస్ మ్యాచ్‌ను గయానాలో ఆడాల్సి ఉందని, కానీ షెడ్యూల్‌ను ఇండియాకు ఫేవర్‌గా చేయడం వల్ల అన్నీ మారినట్లు చెప్పాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై సెమీస్‌లో సౌతాఫ్రికా 9 వికెట్ల తేడాతో నెగ్గింది.

# టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై భారత్ ఘన విజయం






**మన వార్త** టీ20 ప్రపంచకప్‌లో రెండో వర్షం ఇబ్బంది కలిగించినప్పటికీ సెమీఫైనల్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై భారత్ ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి 57 బ్యాట్ పని చెప్పాడు. మరోవైపు మొదట్లో అవుట్ అయిన కోహ్లీ అయినప్పటికీ తనదని సెల్లో బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ. అదేవిధంగా సూర్యకుమార్ యాదవ్ కూడా 47 బ్యాట్ కు పని చెప్పారు. వికెట్లు పడుతున్నప్పటికీ రన్ రేట్ తగ్గకుండా ప్రతి ఒక్కరూ చక్కగా బ్యాటింగ్ చేశారు. దీనితో భారత్ స్కోరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. లక్ష్య చేతనలో దిగిన ఇంగ్లాండ్ భారత్ బౌలర్ల దాటికి 16.4 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 103 పరుగులు మాత్రమే చేసింది. దీనితో 29న జరిగే ఫైనల్ లో దక్షిణాఫ్రికా, భారత్ తో తలపడనుంది.